# టుడే వినోదం






## అభిమానికి చిరు వరం...

అభిమానుల పట్ల మెగాస్టార్ చిరంజీవి చూపించే ప్రేమ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. తన అభిమానులను అభిమానులుగానే కాక, కుటుంబ సభ్యుల్లా భావిస్తారు చిరు. వారిని అక్కున చేర్చుకోవడంలో ఆయన ముందు వరుసలో ఉంటారు. మహోన్నతమైన వ్యక్తిత్వం, సేవాతత్వంతో కోట్లాది మంది అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. మరోసారి ఆయన తన మానవత్వాన్ని చాటుకున్నారు. %ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోనికి చెందిన చిరంజీవి వీరాభిమాని రాజేశ్వరి చిరుని కలవాలనే కలతో సైకిల్‌పై హైదరాబాద్‌కు ప్రయాణం మొదలు పెట్టారు. ఎన్నో శారీరక, మానసిక సవాళ్లు ఎదురైనా చిరంజీవిపై వున్న అపారమైన అభిమానం, ప్రేమ విజయవంతంగా ముందుకు తీసుకెళ్లింది. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి, రాజేశ్వరిని హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఆమె అంకితభావానికి, తనను చేరుకోవడానికి చేసిన కృషికి చిరు చలించిపోయారు. ఆమెను సహృదయంతో ఇంటికి ఆహ్వానించారు. ఈ సందర్భంలో రాజేశ్వరి, చిరుకి రాఖీ కట్టగా, ఆమెకు ఆశీస్సులు అందించి చీరను బహుమతిగా ఇచ్చారు. అంతే కాదు రాజేశ్వరి పిల్లల విద్య కోసం, వారి భవిష్యత్తులో వెలుగు నింపడం కోసం పూర్తి స్థాయి ఆర్థిక సహాయం అందించనున్నట్లు హామీ ఇచ్చారు చిరంజీవి. %ప్రస్తుతం చిరంజీవి వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర, అనిల్ రావిపూడితో 'మన శంకర్‌వర ప్రసాద్‌గారు' చిత్రాలు చేస్తున్నారు. విశ్వంభర వచ్చే ఏడాది సమ్మర్‌లో, అనిల్ రావిపూడి సినిమా సంక్రాంతికి రాబోతున్నాయి. ఇవి కాకుండా బాబీ కొల్లి దర్శకత్వంలో ఓ సినిమా, శ్రీకాంత్ ఓదెలతో ఓ సినిమా చేయబోతున్నారు.



## జాన్వీకపూర్.. మరో కొత్త సినిమా టీజర్ వచ్చేసింది




వరుణ్ దావన్ జాన్వీకపూర్ సాన్య మల్హోత్రా , రోహిత్ సరాఫ్ జంటలుగా బాలీవుడ్‌లో రూపొందిన కొత్త చిత్రం సన్నీ సన్‌స్కారి తులసీ కుమారి . ఔట్ అండ్ ఔట్ వినోద ప్రధానత్మకంగా రూపొందిన ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించగా ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్ నిర్మించారు.దాదాపు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా విడుదలకు ముస్తాబయింది. ఈ నేపథ్య ంలో మేకర్స్ తాజాగా ఈ మూవీ టీజర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాను దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 2న సినిమాను థియుటర్లకు తీసుకు వస్తున్నట్లు ప్రకటించారు.ఇక టీజర్ విషయానికి వస్తే.. ఇటీవలే జాన్వీ నటించిన పరమ్ సుందరి సినిమాలో మొదటి నుంచి చివరి వరకు కట్టుబొట్టుతో అసాంతం చీరలో కనబడి పక్కింటి అమ్మాయిగా మెస్మరైజ్‌చేసిన విషయం తెలిసిందే. అయితే.. ఇప్పుడు ఈ సన్‌స్కారి చిత్రానికి వచ్చే సరికి జాన్వీ పూర్తి విరుద్దమైన మోడ్రన్ డ్రెస్‌లో దర్శణమిచ్చి షాకిచ్చింది. కేవలం 50 సెకండ్లు మాత్రమే ఉన్న ఈ టీజర్‌ను రిలీజ్ డేట్ ఎనౌన్స్ మెంట్‌కు మాత్రమే ఉపయోగించగా మధ్యలో వచ్చిన సింగిల్ లైనర్ పంచ్‌లు ఆకట్టుకునేలా ఉన్నాయి.

## ఈ సినిమా ఏంటి.. ఇంత భయంకరంగా ఉంది! భయపడి చస్తారు




%మనకు మాములుగా హర్రర్ సినిమాలంటే మొదటగా గుర్తొచ్చేది హాలీవుడ్ బ్లాక్ బస్టర్ సినిమాలు ది రింగ్, కంజూరింగ్, నన్ వంటివి అనేకం మైండ్‌లోకి వస్తాయి. ఆపై మన దేశానికి వచ్చే సరికి బాలీవుడ్‌లో వచ్చిన భూత్, తెలుగులో వచ్చిన రాత్రి చిత్రాలు ఫేమస్. ఆ తర్వాత లారెన్స్ నుంచి వచ్చిన కాంచన సిరీస్ చిత్రాలు సౌత్ తో పాటు నార్త్‌ను షేక్ చేశాయి. ఇదే కోవలో గుజరాత్ నుంచి వచ్చిన సూపర్ నేచురల్ సైకలాజికల్ హర్రర్ థ్రిల్లర్ చిత్రం వష్ కృష్ణదేవ్ యాగ్నిక్ దర్శకత్వంలో 2023లో సాదా సీదా బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం సంచలనాలు క్రియేట్ చేసింది. ఒళ్ళు గగుర్పొడిచే దృశ్యాలు, స్కూల్ పిల్లల చుట్టూ తిరిగే హింసాత్మక సన్నివేశాలతో ఈ సినిమా అందరినీ బాగా భయ పెట్టింది కూడా. దీంతో బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగణ్ సైతాన్ పేరుతో హిందీలో రిమేక్ చేసి హిట్ కొట్టారు. %'వష్' కథ ఒక మాంత్రికుడి చుట్టూ తిరుగుతుంది. అతడు వశీకరణ విద్య ద్వారా స్కూల్ పిల్లలను తన వశం చేసుకొని, వారి జీవితాలతో ఆటలాడుతాడు. చివరకు ఓ అమ్మాయి తండ్రి ఈ దుష్టశక్తులను ఎలా ఎదుర్కొన్నాడనేది కథలోని కీలక అంశం. ఇప్పుడు ఈ వష్ సినిమాకు సీక్వెల్‌గా పుష్కరం తర్వాత జరిగే కథగా వష్2 నెక్స్ట్ లెవల ను గుజరాతీలో తెరకెక్కించి హిందీలో డబ్ చేసి ఒకే సారి ఈ వినాయక చవితికి థియేటర్లలోకి తీసుకు వచ్చారు. మొదటి భాగంతో పోలిస్తే, ఈ సీక్వెల్ మరింత భయానకంగా, షాకింగ్ కంటెంట్‌తో రూపొందింది. జానకి బోడివాలా హితూ కనోడియా హితేన్ కుమార్ లతో పాటు మన తెలుగులో పాపులర్ హీరోయిన్, బిగ్ బాస్ కంటెస్టెంట్ మోనాల్ గజ్జర్ కీ రోల్ చేయడం విశేషం.

## కొత్త వివాదానికి తెర తీసిన 'మదరాసి'




కొన్నేళ్ళ పాటు తెలుగు వారిని మదరాసీలుగానే ఉత్తరాది వాళ్ళు గుర్తించే వాళ్ళు. మహానటుడు, నాయకుడు ఎన్టీఆర్‌పుణ్యమా అని తెలుగుజాతికి జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో ఓ గుర్తింపు వచ్చింది. తెలుగువారి ఆత్మగౌరవ నినాదం ఎన్టీఆర్ ను ఏకంగా అధికార పీఠంపై కూర్చోపెట్టింది. దక్షిణాది వారిని గంపగుత్తగా 'మదరాసి' అనేయడం సరైనది కాదని ఎన్టీఆర్ వంటివారు అనేక సార్లు చెప్పారు. ఇప్పుడా ఆ పదాన్ని తిరిగి దక్షిణాది వారందరికీ కట్టబెట్టే ప్రయత్నాన్ని తమిళ దర్శకుడు ఎ. ఆర్. మురుగదాస్ చేయడాన్ని కొందరు తెలుగువాళ్ళు ఆక్షేపిస్తున్నారు.చిరంజీవి , రజనీకాంత్ మహేశ్ బాబు , ఆమీర్ ఖాన్ సల్మాన్ ఖాన్ మొదలు కొని ఎంతోమంది స్టార్ హీరోలతో సినిమాలు తెరకెక్కించిన ఎ. ఆర్. మురుగదాస్ తాజా చిత్రం 'మదరాసి' సెప్టెంబర్ 5న విడుదల కాబోతోంది.

## 'కూలీ'కి.. మద్రాస్ హైకోర్టు షాక్! పిటిషన్ కొట్టివేత




నటుడు రజనీకాంత్ 'కూలీ' చిత్రానికి సర్టిఫికేట్ విషయంలో నిర్మాతకు గట్టి షాక్ తగిలింది. ఆ సినిమాకు యూ–ఏ సర్టిఫికెట్ పంపిణీ చేయలేమని మద్రాస్ హైకోరు, త్తర్వులు జారీ చేసింది. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొంది ఆగస్టు 14న విడుదలైన కూలీ చిత్రానికి సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్ పంపిణీ చేయడం వల్ల ఈ సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్లలో పిల్లలను అనుమతించడం లేదు. అందువల్ల ఈ చిత్రానికి యూ–ఏ సర్టిఫికెట్ పంపిణీ చేయాల్సిందిగా సెన్సార్ బోర్డుకు ఉత్తర్వులు జారీ చేయాలంటూ కూలీ చిత్ర నిర్మాణ సంస్థ సన్‌టీవీ నెట్‌వర్క్ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసు జస్టిస్ తమిళ్ సెల్వీ ముందు ఇటీవల విచారణకు వచ్చిన సమయంలో సెన్సార్ బోర్డు తరుఫున దాఖలు చేసిన నివేదికలో ఆ చిత్రంలో అధికంగా ఫైటింగ్ సన్నివేశాలు, మద్యం, ధూమపానం సేవించే సన్నివేశాలతో పాటు అసభ్యకరమైన సంభాషణలున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో, కూలీ చిత్రాన్ని వీక్షించిన రెండు ప్రత్యేక బృందాలు ఈ చిత్రాన్ని చూసేందుకు చిన్నారులకు అర్హులు కారని నిర్ధారించారు.

## నిశ్చితార్థం అయిపోయింది...




ప్రముఖ కథానాయకుడు విశాల్ మొత్తానికి ఓ ఇంటి వాడు అయిపోతున్నాడు. ఆ మధ్య నటి సాయి ధన్సిక తో తాను ప్రేమలో ఉన్నానని, త్వరలోనే తాము పెళ్ళి చేసుకుంటామని విశాల్ ప్రకటించాడు. %నిజానికి ఆగస్ట్ లో వీరి పెళ్ళి జరుగుతుందని అంతా అనుకున్నారు. అయితే... విశాల్ మాట ఇచ్చినట్టుగా 'నడిగర్ సంఘం'లో వివాహ వేదిక నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడంతో ఆ పెళ్ళి వాయిదా పడింది. దాంతో తన పుట్టిన రోజునే కుటుంబ సభ్యుల సమక్షంలో సాయి ధన్సికతో తన ఎంగేజ్ మెంట్ జరిగిందని విశాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలనూ విశాల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అభిమానులు, సినిమా రంగానికి చెందిన వారు శుభాకాంక్షలు తెలియచేస్తున్నారు.ఓ%ప్రస్తుతం విశాల్ 'మకుటం' మూవీలో నటిస్తున్నాడు.

